# స్వచ్ఛంద సంస్థలు సహకరించాలి : జేసీ




జేసీ దినేష్‌కుమార్‌కు పౌష్టికాహార సంచులను అందజేస్తున్న బాస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు

గుంటూరు(తూర్పు), మే 13: కొవిడ్ విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వాలు చేపట్టే చర్యలతోపాటు స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా ముఖ్యమని జేసీ దినేష్‌కుమార్ తెలిపారు. కొవిడ్ కేర్ సెంటర్లలోని 200 మంది బాధితులకు డ్రైఫ్రూట్స్, పండ్లు, బూస్టింగ్ పౌడర్ల బ్యాగులను గురువారం భారత్ అభ్యుదయ సేవా సమితి(బాస్) సభ్యులు జేసీకి అందజేశారు. ఈ సందర్భంగా బాస్ సంస్థ చీఫ్ కో-ఆర్డినేటర్ చుక్కా జోసఫ్‌ఆదోని మాట్లాడుతూ గత సంవత్సరంలో కొవిడ్ ప్రారంభం నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కొవిడ్ నోడల్ అధికారి మధుసూదనరావు, జిల్లా బాలల సంరక్షణ అధికారి విజయ్‌కుమార్, చుక్కా చంద్రపాల్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

## బాధితులకు పోషకాహారం అందజేత

నారాయణపురం (దాచేపల్లి), న్యూస్‌టుడే: భారత్ అభ్యుదయ సేవాసమితి ఆధ్వర్యంలో దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నడికూడి, నారాయణపురం ప్రాంతాల్లో కరోనాతో బాధపడుతున్న 60 మందికి శనివారం పోషకాహారాన్ని అందజేశారు. సమితి అధ్యక్షురాలు గర్నెపూడి ప్రశాంతి, చీఫ్ సమన్వయకర్త చుక్కా జోసఫ్ ఆంటోనీతో పాటు ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

Date : 30/05/2021
EditionName : ANDHRA PRADESH( GUNTUR RURAL )
PageNo :

# వలస కూలీలకు నిత్యావసరాల పంపిణీ

దాచేపల్లి, జూన్ 12: పొట్టచేతపట్టుకొని వ్యవసాయ పనుల నిమిత్తం ఇతర జిల్లాల నుంచి వచ్చిన వలస కూలీలకు భారత అభ్యుదయ సేవాసమితి నిత్యావసర సరుకులు పంపిణీ చేసింది. శనివారం నడికుడి రైల్వేస్టేషన్ సమీపంలో నివాసముంటున్న



శానిటైజర్‌లు, మాస్కులు అందజేస్తున్న బాస్ సంస్థ ప్రతినిధులు

**సత్తెనపల్లి, మే 20 (ప్రభన్యూస్) :** ది భరత్ అభ్యుదయ సేవా సంస్థ (బాస్) గుంటూరు వారు గురువారం సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాల సిబ్బందికి మాస్కులు, శానిటైజర్లు, ఫేస్ మాస్కులు, గ్లౌజ్‌లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుష్మాకు అందజేశారు. ఆమె చేతులు మీదుగా సిబ్బందికి పంపిణీ చేయించారు. అంతే కాకుండా ఇక్కడ చికిత్స పొందుతున్న కరోనా పేషెంట్లకు డ్రైఫుడ్స్‌ను అందించారు. సంస్థ ప్రతినిధి చుక్కా చంద్రపాల్, ఛీఫ్ కో-ఆర్డినేటర్ జోసెఫ్ ఆంథోని, వాలంటీర్ నాగరాజు, స్థానిక నాయకులు యార్డు మాజీ చైర్మన్ మాదంశెట్టి వేదాద్రి, నకరికల్లు జెడ్‌పిటిసి అభ్యర్ధి షేక్ సైదా, గాండ్ల వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సామాజిక సేవలు అభినందనీయం

గుంటూరు కల్చరల్, జూన్11, ప్రభాతవార్త : పేద ప్రజలతో పాటు ఉపాధ్యాయులు, కరోనా, హెచ్ఐవి పీడిత ప్రజల కోసం పౌష్టికాహారం, నిత్యావ సరాలతో ఆదుకుంటున్న "బాస్" స్వచ్ఛంద సంస్థ సామాజిక, మానవతా సేవలు ప్రశంసనీయమని జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మరియు జిల్లా కరోనా నోడల్ అధికారి మధ ఎసూదన్‌రావు పేర్కొన్నారు .భారత్ అభ్యుదయ సేవాసమితి (బాస్) ఆధ్వర్యంలో స్థానిక ఏటి అగ్రహారం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో 150మంది ప్రైవేటు ఉపాధ్యాయులతో పాటు పాస్టర్లు, కోవిడ్ బారి నుంచి కోలుకున్న పేదలకు 10కిలోల చొప్పున బియ్యం, కూరగాయలు, క ందిపప్పు, నూనెలు, సబ్బులు, టూత్ పేస్టులు, తదితర నిత్యావసరాలు అందజేశారు.



గుంటూరు వార్త
Sat, 12 June 2021
https://epaper.vaartha.com/c/61071!

# కోవిడ్ బాధితులకు ఇమ్యూనిటీ బూస్ట్ కిట్ల పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న గౌరీ శిరీష

**గుంటూరు ఎడ్యుకేషన్:** ప్రభుత్వ సమగ్రాసుపత్రిలోని కోవిడ్ కేర్ సెంటర్లో చికిత్స పొందుతున్న కోవిడ్ బాధితులకు రోగనిరోధక శక్తిని పెంచేందుకు దోహదం చేసేఇమ్యూనిటీ బూస్టర్ కిట్లను సోమవారం పంపిణీ చేశారు. ప్రజ్వల కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ, భారత అభ్యుదయ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రజ్వల సొసైటీ అధ్యక్షురాలు పెరుమాళ్ళ గౌరీ శిరీష మాట్లాడుతూ కోవిడ్ వ్యాధి గ్రస్తులు త్వరగా కోలుకునేందుకు అవసరమైన పౌష్టికాహారంతో కూడిన కిట్లను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధి ముక్కా చంద్రపాల్, వలంటీర్లు పాల్గొన్నారు.

TE 8
CAMERA

# మాస్కులు, శానిటైజర్‌లు అందజేత

**సత్తెనపల్లి, మే 13 (ప్రభన్యూస్) :** ది భరత్ అబ్యుదయ సేవా సంస్థ (బాస్) గుంటూరు వారు గురువారం స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని సిబ్బందికి మాస్కులు, ఫేస్ మాస్కులు, శానిటైజర్లను అందజేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుష్మా చేతులు మీదుగా వీటిని సిబ్బందికి పంపిణీ చేశారు. అంతే కాకుండా కోవిడ్ బాదితులకు డ్రైపుడ్స్, మాస్కులు, శానిటైజర్లు, ఫేస్ మాస్కులను అందజేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 30 మంది పేషెంట్లకు డ్రైపుడ్స్‌ను వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు వీటిని అందజేశామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాస్ సంస్థ ప్రతినిధి చుక్కా చంద్రపాల్, చీఫ్ కో-ఆర్డినేటర్ జోసెఫ్ ఆంథోని, వాలంటీర్ నాగరాజు, స్థానిక న్యాయవాదులు దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, జానీఖాజావలి, శేఖర్, మాబుసుభాని, సాంబశివరావు, కన్నా తదితరులు పాల్గొన్నారు.



కిట్లు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

ఆంధ్రప్రభ Fri, 14 May 2021
https://epaper.prabhanews.com/c/60447923

ఈనాడు
epaper.eenadu.net

# స్వచ్ఛంద సంస్థల చేయూత అభినందనీయం

**నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే:** కరోనా బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలు, పౌష్టికాహారంతో పాటు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న చేయూత అభినందనీయమని జిల్లా సంయుక్త పాలనాధికారి దినేష్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం భారత్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో 200 మంది కొవిడ్ రోగులకు డ్రైఫ్రూట్స్, ఇమ్యూనిటీ బూస్టింగ్ పౌడర్లు, మాస్కులు జేసీకి అందజేశారు. కార్యక్రమంలో సంస్థ చీఫ్ కోఆర్డినేటర్ చుక్క జోసఫ్ ఆదోని, జిల్లా కొవిడ్ నోడల్ అధికారి మధుసూదనరావు, జిల్లా బాలల సంరక్షణ అధికారి విజయకుమార్, చుక్క చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.



జేసీ దినేష్‌కుమార్‌కు ఆహార కిట్లు అందజేస్తున్న సంస్థ సభ్యులు



# కోవిడ్ బాధితులకు 'బాస్' పౌష్టికాహారం

**ప్రజాశక్తి - గుంటూరు**

కరోనా బాధితులకు పౌష్టికాహారం అందించటంలో భారత్ అభ్యుదయ సేవసమితి (బాస్) వంటి స్వచ్ఛంద సంస్థలు మరింతగా సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. పలు కోవిడ్ కేర్ కేంద్రాల్లో చికిత్స పొందుతున్న 200 మంది కరోనా బాధితులకు సమితి ఆధ్వర్యంలో డ్రై ఫ్రూట్స్, పండ్లు, ఇమ్యూనిటీ బూస్టింగ్ పౌడర్లు, మాస్కులు జెసి గురువారం అందించారు. సమితి చీఫ్ కో-ఆర్డినేటర్ చుక్క జోసెఫ్ ఆదోని మాట్లాడుతూ ఏడాది కాలంగా గుంటూరు నగరంతో పాటు జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో లాక్‌డౌన్ సందర్భంగా 10 వేల కుటుంబాలకు నిత్యావసరాలు అందించామని చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా కోవిడ్ నోడల్ అధికారి మధుసూదన్‌రావు, జిల్లా బాలల సంరక్షణ అధికారి విజయకుమార్, చుక్క చంద్రపాల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి గుంటూరు Fri, 14 May 2021
epaper.prajasakti.com

Date : 14/05/2021 EditionName : ANDHRA PRADESH( GUNTUR CITY ) PageNo :

# కోవిద్ బాధితులకు
# స్వచ్ఛంద సంస్థల సహకారం మరింత అవసరం
## జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్




**గుంటూరు, మే 13 (ఆంధ్రపత్రిక) :** కరోనా వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల వైద్య సేవలతో పాటు వారికి కావలసిన పౌష్టికాహారం అందించటంలో భారత్ అభ్యుదయ సేవ సమితి లాంటి స్వచ్ఛంద సంస్థలు మరింతగా సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం భారత్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ కోవిడ్ కేర్ కేంద్రాలలో చికిత్సలు తీసుకుంటున్న 200 మంది కరోనా బాధితులకు రోగ నిరోధక శక్తి పొందేందుకు డ్రై ఫ్రూట్స్, పండ్లు, ఇమ్యూనిటీ బూస్టింగ్ పౌడర్లు, మాస్కులు జాయింట్ కలెక్టర్ దినేష్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా బాస్ స్వచ్ఛంద సంస్థ చీఫ్ కోఆర్డినేటర్ చుక్క జోసెఫ్ ఆదోని మాట్లాడుతూ గత సంవత్సర కాలం పైగా కోవిడ్ లాక్ డౌన్ సందర్భంగా గుంటూరు నగరం తో పాటు జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాలలో పదివేల కుటుంబాలకు నిత్యావసరాలు అందించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కోవిడ్ నోడల్ అధికారి మధుసూదన్ రావు, జిల్లా బాలల సంరక్షణ అధికారి విజయకుమార్, చుక్క చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బాస్ స్వచ్ఛంద సంస్థ సేవలు ప్రశంసనీయం




నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూదనరావు

**గుంటూరు ఎడ్యుకేషన్:** పేదలు, ప్రైవేటు ఉపాధ్యాయులు, కరోనా, హెచ్ఐవీ బాధితులకు పౌష్టికాహారం, నిత్యావసర సరుకుల్ని అందిస్తున్న బాస్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు ప్రశంసనీయమని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డెప్యూటీ డైరెక్టర్ మధుసూదనరావు పేర్కొన్నారు. భారత్ అభ్యుదయ సేవా సమితి (బాస్) ఆధ్వర్యంలో ఏటీ అగ్రహారంలోని సెంట్రల్ పబ్లిక్ స్కూలు ప్రాంగణంలో శుక్రవారం 150 మంది ప్రైవేటు ఉపాధ్యాయులతో పాటు పాస్టర్లు, కోవిడ్ బారిన పడి కోలుకున్న పేదలకు 10 కిలోల చొప్పున బియ్యం, వంటనూనె, నిత్యావసర సరుకుల్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాస్ ముఖ్య సమన్వయకర్త చుక్కా జోసఫ్ అంథోని మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారి మొదటిసారి విజృంభించిన సమయంలో ఎనిమిది వేల మంది పేదలకు బియ్యం, నిత్యావసర సరుకుల్ని అందజేశాయమని తెలిపారు. ప్రస్తుత సెకెండ్ వేవ్‌లో కోవిడ్‌తో ఉపాధిని కోల్పోయిన పేద ఉపాధ్యాయులతో పాటు కరోనా బారిన పడిన 600 మందికి పౌష్టికాహారాన్ని అందజేశామని వివరించారు. కార్యక్రమంలో జిల్లా కోవిడ్ సమన్వయకర్త బి.విజయ్‌కుమార్, బాస్ సంస్థ ప్రతినిధి చుక్కా చంద్రపాల్, పాఠశాల డైరెక్టర్ ఎస్పీ రామచంద్రరావు, నాగరాజు, బండి రవి, మధుసూదనరావు పాల్గొన్నారు.

సాక్షి Sat, 12 June 2021
https://epaper.sakshi.com/c/61072104

# ప్రైవేటు టీచర్లకు నిత్యావసరాలు అందజేత




నిత్యావసరాలు అందజేస్తున్న మధుసూదన్‌రావు

గుంటూరు అర్బన్,జూన్ 11 (ప్రభ న్యూస్):పేద ప్రజలతో పాటు ఉపాధ్యాయులు,కరోనా, హెచ్ఐవి పీడిత ప్రజల కోసం పౌష్టికాహారం,నిత్యావసరాల తో ఆదుకుంటున్న బాస్ స్వచ్ఛంద సంస్థ సామాజిక, మానవతా సేవలు ప్రశంసనీయమని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్,జిల్లా కరోనా నోడల్ అధికారి మధుసూదన్ రావు పేర్కొన్నారు. భారత్ అభ్యుదయ సేవాసమితి (బాస్) ఆధ్వర్యంలో స్థానిక ఏటి అగ్రహారం సెంట్రల్ పబ్లిక్‌స్కూల్ ఆవరణలో నూట 50 మంది ప్రైవేటు ఉపాధ్యాయులతో పాటు పాస్టర్లు,కొవిడ్ బారి నుంచి కోలుకున్న పేదలకు నిత్యావసరాలు అందజేశారు.ఈ సందర్భంగా బాస్ చీఫ్ కోఆర్డినేటర్ చుక్క జోసెఫ్ ఆంటోని మాట్లాడుతూ కొవిద్ మహమ్మారి మొదటిసారి విజృంభించినప్పుడు 8 వేల మంది పేదలకు బియ్యం,నిత్యావసరాలు అందజేశామని చెప్పారు. రెండవ సారి కోవిడ్ వల్ల ఉపాధి కోల్పోయిన పేద ఉపాధ్యా యుల తో పాటు కరోనా బారిన పడిన 600 మందికి పౌష్టికాహారాన్ని అందించావుని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోవిడ్ కోఆర్డినేటర్ బి విజయ్ కుమార్, బాస్ సంస్థ ప్రతినిధి చుక్కా చంద్రపాల్, సెంట్రల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎస్ పి రామచంద్ర రావు,నాగరాజు, బండి రవి,మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Sat, 12 June 2021
https://epaper.prabhanews.com/c/61071720

# వలస కూలీలకు నిత్యావసరాల పంపిణీ

దాచేపల్లి, జూన్ 12: పొట్టచేతపట్టుకొని వ్యవసాయ పనుల నిమిత్తం ఇతర జిల్లాల నుంచి వచ్చిన వలస కూలీలకు భారత అభ్యుదయ సేవాసమితి నిత్యావసర సరుకులు పంపిణీ చేసింది. శనివారం నడికుడి రైల్వేస్టేషన్ సమీపంలో నివాసముంటున్న తెలంగాణ మహబూబ్‌నగర్, వరంగల్ ప్రాంతాలతోపాటు, కృష్ణా జిల్లాల నుంచి వచ్చిన 50 మంది కుటుంబాలకు రూ. 1లక్ష విలు వైన నిత్యావసర సరుకులను పంపిణీచేశారు. భారతీయ అభ్యుదయ సేవాసమితి ప్రెసిడెంట్ గర్నెపూడి ప్రశాంతి మాట్లా డుతూ బాస్ సంస్థ ద్వారా కరోనా మొదటి దశలో 8వేల మందికి నిత్యావసర సరకులు పంపిణీచేశామని తెలిపారు. కార్యక్రమంలో చీఫ్‌కోఆర్డినేటర్ జోసఫ్ ఆంథోని, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు జి.లిం కన్, తేజశ్రీ ఉన్నారు.

పిడుగురాళ్ల

## ఇమ్యూనిటీ బూస్టరెగ్ కిట్స్ ని అందించిన భారత అభ్యుదయ సేవ సమితి (బాస)



గుంటూరు. పలనాడువార్త

గుంటూరు జిల్లాలో సోమవారం ప్రజ్వల కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో GGH Covid వార్డ్ నందు Covid వచ్చి కొలుకున్న వారికి immunity boosting కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఆలాగే చికిత్సా పొందుతున్నవారి నుండిdischarge అవుతున్నా వారి నుండి feed-back ని తీసుకోవడం జరిగింది. అందరు GGH నందు వైద్యులు, సిబ్బంది మంచిగా సర్వీస్ అందిస్థున్నరని సకాలంలో స్పందిస్థున్నరని చెప్పాడాం చాలా సంతోషంగా ఉంది, అందరు త్వరగా కొలుకొవలని కోరుకుంటున్నాం. ఇమ్యూనిటీ బూస్టరెగ్ కిట్స్ ని అందించిన వారు భారత అభ్యుదయ సేవ సమితి (బాస ) స్వచ్చంద సంస్థ ప్రతినిధి చంద్ర పాల్ చుక్క సహకారంతో కార్యక్రమం నిర్వహించడం జరిగింది,సోమవారం కార్యక్రమం లో వెంకట్, అనిల్, మణి కంఠ, వాలంటీర్ సర్వీస్ ను అందించారు.